క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): దేవులపల్లి గ్రామానికి చెందిన చాకలి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం బీజేపీ నాయకులు రఘువీరారెడ్డి సహకారంతో మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కాజిపేట రాజేందర్ మండల అధ్యక్షుడు రాకేష్, ఓబీసీమోర్చ జిల్లా కార్యదర్శి అశోక్, గ్రామస్తులు నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం కూల్చివేశారని గ్రామస్తుల ఆగ్రహం



రాజిపేటలో పెద్దమ్మతల్లి ఆలయంవద్ద పూజలు చేస్తున్న ముదిరాజ్‌లు

కౌడిపల్లి(నర్సాపూర్): రాజిపేట గ్రామ సమీపంలోని పెద్దమ్మతల్లి ఆలయాన్ని (చిన్నది) రియల్‌ఎస్టేట్ వ్యాపారి కూల్చివేశారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం గ్రామ ముదిరాజ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు క్రిష్ణ, సత్యనారాయణ, మన్నె నాగరాజు, సుంకె దుర్గయ్య తదితరులు మాట్లాడుతూ రాజిపేట గ్రామ సమీపంలో గాండ్ల పోచయ్య పొలంలో ఎన్నో ఏళ్ల నుంచి పురాతన పెద్దమ్మతల్లి ఆలయం (చిన్నది) ఉన్నట్లు చెప్పారు. కాగా సమీపంలోని పొలాన్ని రియల్‌ఎస్టేట్ వ్యాపారి కొనుగోలు చేసినప్పటికీ అందులో ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. ఇటీవల ముదిరాజ్ సంఘం సభ్యులు ఆలయ నిర్మాణం చేపట్టేందుకు స్థలం చదును చేయగా రియల్‌ఎస్టేట్ వ్యాపారి డోజర్‌తో ఆలయాన్ని పూర్తిగా తొలగించారన్నారు. దీంతో గ్రామస్తులు ఆలయం రాళ్లను తిరిగి ఒక్కచోట పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, లక్ష్మయ్య, వీరేశం, వెంకటేశం, రాములు, చెన్నయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్‌-4 అభ్యర్థులకు ప్రత్యేక బస్సులు

గజ్వేల్‌రూరల్: గ్రూప్‌-4 అభ్యర్థుల కోసం జీపీపీ(గజ్వేల్‌-ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. గజ్వేల్ బస్టాండ్ నుంచి జూలై 1న ఉదయం 4 గంటల నుంచి సంగారెడ్డికి, 5 గంటల నుంచి జేబీఎస్‌కు, 6 గంటల నుంచి సిద్దిపేట మార్గంలో ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గజ్వేల్ పట్టణంలో ఉన్న బాలికల, బాలుర హబ్‌లలో పరీక్ష రాసే అభ్యర్థుల కోసం ప్రజ్ఞాపూర్ చౌరస్తా నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయని పేర్కొన్నారు. గజ్వేల్‌తో పాటు ప్రజ్ఞాపూర్‌లోని బస్టాప్‌ల వద్ద హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు సాయం చేసేందుకు తమ సిబ్బంది అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

కొండపాక(గజ్వేల్): మండల కేంద్రానికి చెందిన మారబోయిన లక్ష్మి వైద్యఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ పథకంలో మంజూరైన రూ.2.50లక్షల ఎల్‌ఓసీని గురువారం జాగృతీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ బాధిత కుటుంబానికి అందజేశారు. లక్ష్మి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఎల్‌ఓసీ మంజూరుపై సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలకు కుటుంబీకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

‘అసత్య ప్రచారాలు చేయడం సరికాదు’

గజ్వేల్‌రూరల్: సెలవుల్లో ఉన్న ప్రధానోపాధ్యాయురాలు పాఠశాలకు రావడం లేదంటూ అసత్య ప్రచారాలు చేయడం సరికాదని గురువారం ఒక ప్రకటనలో ఎంఈవో సునీత పేర్కొన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సంగాపూర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఈ నెల 21 నుంచి తన అనుమతితో పాటు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శోభ వద్ద సైతం అనుమతి పొందిన తర్వాతే చైల్డ్ కేర్ లీవ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో డీబీఎఫ్ నాయకులు వేణు, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్‌లు మండల స్థాయి విద్యాశాఖ అధికారులను సంప్రదించకుండా ప్రకటన చేయడంతో సెలవుల్లో ఉన్న ప్రధానోపాధ్యాయురాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించే అవకాశమున్నా సంబంధిత అధికారి వివరణ తీసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్



కౌడిపల్లి : కూకుట్లపల్లిలో ఈద్గావద్ద ప్రార్థనలు



చిన్నశంకరంపేటలో ఈద్గా వద్ద ప్రార్థనలు



నిజాంపేటలో ప్రార్థనలు



చిలప్‌చెడ్(నర్సాపూర్): బండపోతుగల్‌లో మత గురువు బోధనలు వింటున్న ముస్లింలు



మనోహరాబాద్: కాళ్ళకల్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లిం యువకులు



నర్సాపూర్‌లో హైదర్‌బేగ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

కొల్చారం(నర్సాపూర్): మసీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు ఇమామ్‌లు ఖురాన్ గ్రంథంలోని మహమ్మద్ ప్రవక్త యొక్క వచనాలను చదివి వినిపించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్‌లో ముస్లింల మత గురువు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ జరుపుకుంటారన్నారు.

నర్సాపూర్

నర్సాపూర్: పట్టణ ముత్తవల్లి మౌలానా ఖాజీ మసియోద్దీన్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

రామాయంపేటలో

రామాయంపేట(మెదక్): నార్సింగి ఎస్ఐ నర్సింలు మైనారిటీ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని అన్ని గ్రామాల్లో ఈద్గాల వద్ద, దర్గాల వద్ద ముస్లీం సోదరులంతా సాముహిక ప్రార్థనలు చేశారు.

నిజాంపేట..

నిజాంపేట(మెదక్): నిజాంపేటలో బక్రీద్ ఘనంగా నిర్వహించారు.

కౌడిపల్లి(నర్సాపూర్):

కౌడిపల్లితోపాటు వెల్మకన్న, కూకుట్లపల్లి, భుజిరంపేట, దేవులపల్లి, మహ్మద్‌నగర్, తునికి, వెంకట్రావ్‌పేట, రాజిపేట, సలాబత్‌పూర్, ముత్రాజ్‌పల్లి తదితర గ్రామాల్లో ముస్లీంలు ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ఈద్గా వద్దకు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు గౌస్, దస్తగిరి, రఫీ, లతీఫ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): కాళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, లింగారెడ్డిపేట్, పర్కిబండ, చెట్లగౌరారం గ్రామాలలో మజీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

పెరిక కులసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సత్యనారాయణ, తదితరులు

రామాయంపేట(మెదక్): జిల్లాలో పెరిక కుల సంఘం భవన నిర్మాణానికి రెండెకరాల స్థలంతో పాటు రూ.50 లక్షలు కేటాయించాలని పెరిక కుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు వలిశెట్టి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం సంఘం సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యేను ఆమె నివాస గృహంలో కలిశారు. వెంటనే సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సత్యనారాయణ ఆమెను శాలువా కప్పి సన్మానించారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కీర్తన

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి రూ.1.6లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను ఎంపీపీ తలారి కీర్తన గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సింగరావు, యాదయ్య, కిషన్, వంశీ, ప్రదీప్, రవీందర్, గాలయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలాలకు పార్టీ విస్తారక్‌లు



నర్సాపూర్: పార్టీ విస్తారక్‌లతో కన్వీనర్ మల్లేష్‌గౌడ్



చిన్నశంకరంపేట కార్యకర్తలతో బీజేపీ నాయకులు నాగరాజు

నర్సాపూర్: పార్టీ విస్తారక్‌లు మండలాలకు వెళ్లారని బీజేపీ నియోజవకర్గ కన్వీనర్ మల్లేష్‌గౌడ్ చెప్పారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. తమిళనాడుకు చెందిన పార్టీ విస్తారక్‌లు బుధవారం రాష్ట్రానికి వచ్చారని, నర్సాపూర్ నియోజకవర్గానికి కేటాయించిన పార్టీ విస్తారక్‌లకు మండలాలు కేటాయించి గురువారం వారిని ఆయా మండలాలకు పంపారన్నారు.

బీజేపీ బలోపేతం కోసం కృషి చేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలంలో బీజేపీ బలోపేతం చేసేందుకు మండల విస్తారక్‌గా తమిళనాడు రాష్ట్ర బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు సంస్థగత విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచర్ల అశోక్, మండల నాయకులు దశరథం, మేడి శ్రీను, ఎల్లం పాల్గొన్నారు.

వరిగుంతంలో సంస్థాగత విస్తారక్ జయంతి

కొల్చారం(నర్సాపూర్): బీజేపీ సంస్థాగత విషయాలు పర్యవేక్షించేందుకు సంస్థాగత విస్తారక్ గా విచ్చేసిన తమిళనాడుకు చెందిన పార్టీ నాయకురాలు జయంతి మండల పరిధిలోని వరిగుంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. హనుమాన్ దేవాలయానికి నర్సాపూర్ యోజకవర్గ నాయకుడు రఘువీరారెడ్డి రూ.55,000 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, వరిగుంతం బూత్ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ భాస్కర్, అంజి పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించండి



అంజిరెడ్డితో వట్టిపల్లి నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని అలిరాజ్‌పేట గ్రామానికి డబుల్ ఇళ్లు, ఎస్సీ, బీసీ కమ్యూనిటీ భవనాలు మంజూరు చేయాలని కోరుతూ గురువారం ఎంపీటీసీ రమ్యరవి, బీఆర్ఎస్ నాయకులు డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డిలను కలిసి వినతిపత్రం అందించారు. వట్టిపల్లి గ్రామంలో ఇళ్ల మధ్య నుంచి డబుల్ రోడ్డు వెడల్పునకు నిధులు మంజూరు కావడంతో రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయే బాధితులకు గృహలక్ష్మి కేటాయించాలని కోరుతూ గ్రామ నాయకులు యశ్వంత్‌రెడ్డి, సత్యనారాయణ, కనకయ్య, ఎల్లయ్యలు అంజిరెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. వారు సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రభుత్వం సరఫరా చేసే మద్యమే అమ్మాలి**

నర్సాపూర్: వైన్ షాపుల్లో, బార్‌లలో ప్రభుత్వం సరఫరా చేసే మద్యం బ్రాండ్లు అమ్మాలని, విదేశి బ్రాండ్లు అమ్మితే చర్యలు తప్పవని ఎక్సైజు సీఐ పద్మ తెలిపారు. నర్సాపూర్‌లోని బార్‌లో విదేశీ మద్యం బాటిలు లభించిన నేపథ్యంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు స్థానిక బార్‌లో తనిఖీలు చేయగా విదేశి మద్యం బాటిలు దొరికాయన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి బార్‌ను సీజు చేశామన్నారు. ఎవరైనా ఇతర బ్రాండ్ల మద్యం బాటిళ్లు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

◆ **అభివృద్ధిని చూసి ఓర్వలేక గొడవలు**

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక కొందరు వ్యక్తులు గొడవలు చేస్తున్నారని సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్ గురువారం పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలు కూల్చివేసి ప్రజల అవసరాల నిమిత్తం కూరగాయల మార్కెట్ నిర్మిస్తే ఓర్వలేక కొందరు పనిగట్టుకుని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తూ గొడవలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా గ్రామాభివృద్ధే లక్ష్యమన్నారు.

◆ **సమయానికి బస్సులు నడపాలి**

చేగుంట(తూప్రాన్): బస్సులను సమయానికి నడిపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేగుంట పట్టణ బాధ్యులు అజయ్ అన్నారు. చేగుంటలో విలేకరులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడిచినా బస్సులు సక్రమంగా నడపడం లేదన్నారు.

◆ **ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి**

గజ్వేల్‌రూరల్: ఆర్టీసీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని విలేజ్ బస్ ఆఫీసర్లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని జాలిగామ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ జయేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టీసీ ద్వారా రాయితీపై బస్‌పాస్‌లను అందించడంతో పాటు శుభకార్యాలకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు, వృద్ధులకు ఆర్టీసీ ద్వారా అందిస్తున్న వివిధ రకాల సేవలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ రాజిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **కొనసాగుతున్న భూనిర్వాసితుల దీక్ష**

వర్గల్(గజ్వేల్): ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమల కోసం సేకరించిన భూమికి చట్టబద్ధమైన పరిహారం అందించాలనే డిమాండ్‌తో వర్గల్ మండలం అవుసులోనిపల్లిలో భూనిర్వాసితుల దీక్ష గురువారం ఏడోరోజుకు చేరింది. మాజీ ఎంపీటీసీ యాదయ్య ఆధ్వర్యంలో పండగ రోజు సైతం భూనిర్వాసిత రైతులు దీక్షను కొనసాగించారు. గోవర్ధన్‌రెడ్డి, యాదగిరి, గోపయ్య తదితరులు దీక్షలో కూర్చున్నారు.

◆ **సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం**

చేర్యాల(సిద్దిపేట): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం వంటిదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపూర్‌కు చెందిన జగ్గయ్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును బాధితుడికి కిరణ్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగు శివశంకర్, ఎస్ఎంసీ చైర్మన్ అంజయ్య, వార్డుసభ్యులు సుభాష్, కిష్టయ్య, మల్లయ్య, జయమ్మ, నాయకులు పాల్గొన్నారు.

◆ **పరామర్శ**

గజ్వేల్‌రూరల్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడు ఆకుల వెంకటేశంను డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. గురువారం గజ్వేల్‌లోని ఆకుల వెంకటేశం ఇంటికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా తొలి ఏకాదశి



పెద్దశంకరంపేటలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



కౌడిపల్లి : శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలోని శ్రీరంగనాయక స్వామి ఆలయంలో పూజలు

కౌడిపల్లి(నర్సాపూర్): తొలి ఏకాదశిని మండలంలోని వెల్మకన్నలో శ్రీరాయగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి శ్రీనివాస్ పూజలు నిర్వహించారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని శ్రీ రుక్మిణీ విఠలేశ్వరాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళిపంతులు, సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎస్.సంతోష్, వైస్‌ఎంపీపీ లక్ష్మీరమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

కొల్చారంలో..

కొల్చారం(నర్సాపూర్):ఆషాఢమాసంలోపౌర్ణమి ముందు వచ్చే తొలి ఏకాదశి పర్వదినాన్ని కొల్చారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటలో గ్రామ యువకులు ఉత్సాహంగా పలు గ్రామీణ క్రీడలు ఆడారు. ప్రతియేట తొలి ఏకదశి సందర్భంగా వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలనే సంకల్పంతో చిర్రగోనే, కబడ్డీ ఆడడం ఆనావాయితీ.

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి, మానెపల్లి, బొమ్మారం, మాసాయిపేట గ్రామాల్లోని రుక్మిణీ పాండురంగ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తెలిపారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వరాలయంతో పాటు శ్రీఅనంతపద్మనాభస్వామి గుట్టపై భక్తులు పూజలు నిర్వహించారు.

చేగుంట(తూప్రాన్): చేగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో, కిష్టాపూర్ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



వెల్దుర్తిలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

గాయకుడు సాయిచంద్‌కు నివాళులు



సాయిచంద్ పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్‌జోన్: ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ అకాల మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో సాయి చంద్ తన గానంతో కీలక పాత్ర పోషించారని, ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటన్నారు. ఆట పాటలతో ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన ఉద్యమ గొంతుకను కోల్పోయామని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

మెదక్ మున్సిపాలిటీ: రాందాస్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యం గంగాధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్స్ వంజరి జయరాజు, గొదల సాయిరాం సమియొద్దీన్, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ఉమర్, గూడూరి అరవింద్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు శివరామ్, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సాయిచంద్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శివ్వంపేట(నర్సాపూర్): ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యమాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాంమోహన్‌రెడ్డి, రవినాయక్, శ్రీధర్‌రెడ్డి తదితరులు చిత్ర పటానికి నివాళ్లు అర్పించారు.

పెద్దశంకరంపేట(మెదక్):పెద్దశంకరంపేటలోని అంబేడ్కర్ చౌక్ వద్ద ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆయా కులసంఘాలు, నాయకులు నివాళర్పించారు. బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీలు వీణసుభాష్‌గౌడ్, దత్తు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పున్నయ్య, కురుమసంఘం జిల్లా కార్యదర్శి గంగారాం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య, తుకారం, లక్ష్మయ్య, విజయ్‌కుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి(నర్సాపూర్): ఎంపీడీఓ కార్యాలయంవద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీపీ రాజునాయక్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్త, రాయిలాపూర్ సర్పంచ్ కురుమ శేఖులు పాల్గొన్నారు.

రాజకీయ పబ్బం గడపడానికే కొమ్మూరిపై విమర్శలు



మాట్లాడుతున్న నర్సింగరావు తదితరులు

కొమురవెల్లి(సిద్దిపేట): బీఆర్ఎస్ నాయకులు రాజకీయ పబ్బం గడపడానికే మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లాద్రి అంజిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై చేసిన విమర్శలను ఖండించారు. బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మెప్పు పొందడానికే కొమ్మూరిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కొమ్మూరికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జంగని రవి, కేశిరెడ్డి మల్లారెడ్డి, మల్లంశేఖర్, పోతుగంటి రవి, మేడికుంట శ్రీను, గొల్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టని బీఆర్ఎస్

చేర్యాల(సిద్దిపేట): ప్రజా సమస్యలు పట్టని బీఆర్ఎస్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడుతూ, అడ్డొచ్చిన వారిపై అక్రమ కేసులు పెట్టించే బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ప్రతాప్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో నాయకులు బాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మల్లేశం, శ్రీకాంత్, చెన్నయ్య పాల్గొన్నారు.